


EVENING EDITION
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
4PM
www.suryaa.com
ఆదివారం
23-03-2025
పేజీలు: 02



## ప్రభుత్వం శాశ్వతం, రాజకీయాలు కాదు

'రాజకీయాలు ఎన్నికల వరకే పరిమితం కావాలన్న విషయాన్ని ఇప్పటికైనా జగన్‌రెడ్డి తెలుసుకోవాలి. ప్రభుత్వం శాశ్వతం, రాజకీయాలు కాదన్న విషయాన్ని గుర్తించాలి' అని మంత్రి లోకేశ్ అన్నారు. శనివారం ఆయన ఈ మేరకు ఓ ప్రకటన చేశారు. 'ప్రభుత్వం మారినా అభివృద్ధి, సంక్షేమాలు కొనసాగించే ప్రజాస్వామ్య స్ఫూర్తిని మీ విధ్వంస పాలనతో బ్రేక్ చేశారు. 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం...టీడీపీ పాలనలో బకాయిలను తాము ఎందుకు చెల్లించాలంటూ మొండికేసింది. టీడీపీ హయాంలో ప్రారంభమైన అభివృద్ధి పనులను నిలిపివేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైసీపీ ప్రభుత్వం విద్యాశాఖలో పెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.4,271 కోట్లు విడతల వారీగా చెల్లిస్తామని మాట ఇచ్చాం. ఇప్పటికే రూ.788 కోట్లు విడుదల చేశాం. తాజాగా రూ.600 కోట్లు విడుదల చేశాం. త్వరలో మరో 400 కోట్లు విడుదల చేస్తాం.'' అని లోకేశ్ తెలిపారు.



## 27న విడుదల కానున్న 'వీర ధీర శూర'

విక్రమ్, దుషార విజయన్ జంటగా ఎస్.యు. అరుణ్‌కుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'వీర ధీర శూర'. హెచ్.ఆర్. పిక్చర్స్ బ్యానర్‌పై రియా శిబు నిర్మించారు. ఎస్.జె.సూర్య, సూరజ్ వెంజరాముడు కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రం తెలుగు రైట్స్‌ని ఎన్.వి.ఆర్ సినిమా దక్కించుకుంది. ఈనెల 27న విడుదలవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హీరో విక్రమ్ మాట్లాడుతూ 'మాస్ సినిమాలు చేస్తున్నాను కానీ రస్టిక్‌గా ఉండే సినిమా చేసి చాలా రోజులైంది. యాక్షన్‌తో పాటు మంచి ఎమోషన్ ఉన్న సినిమా ఇది. డైరెక్టర్ అరుణ్ చాలా అద్భుతంగా తెరకెక్కించాడు. ఫస్ట్ షాట్ నుంచే కథ మొదలవుతుంది. థియేటర్లలో ఆట ప్రారంభాని కంటే ఐదు నిమిషాల ముందే సీట్లలో కూర్చోవాలని ప్రేక్షకులను కోరుతున్నా. తెలుగులో అన్ని రకాల సినిమాలు అద్భుతమైన విజయాన్ని సాధిస్తున్నాయి' అని అన్నారు. నటుడు ఎస్.జె.సూర్య మాట్లాడుతూ 'మంచి కంటెంట్ ఎక్కడున్నా సరే తెలుగు ప్రేక్షకులు గొప్పగా ఆదరిస్తున్నారు.




## ఓటీటీప్లే అవార్డ్స్.. ఉత్తమ నటుడిగా మనోజ్ బాజ్‌పాయ్

సినీ రంగంలో నేషనల్ అవార్డ్స్, ఫిల్మ్ ఫేర్ అవార్డ్స్‌తో పాటు తాజాగా ఓటీటీ అవార్డ్స్ కూడా వచ్చాయి. ఇప్పటికే పలు సంస్థలు ఓటీటీ అవార్డుల పేరిటా నటులకి అవార్డులని అందిస్తున్నాయి. తాజాగా హిందుస్తాన్ టైమ్స్ గ్రూప్‌కి చెందిన ఓటీటీప్లే అవార్డ్స్ 2025 మూడవ ఎడిషన్ మార్చి 22న ముంబైలోని తాజ్ ల్యాండ్స్ ఎండ్‌లో అట్టహాసంగా జరిగింది.

ఇందులో ఉత్తమ నటుడితో పాటు ఉత్తమ వెబ్ సిరీస్ అలాగే నేరుగా ఓటీటీలో విడుదలైన ఉత్తమ చిత్రాలకు నిర్వహాకులు అవార్డులను అందించారు. ఈ అవార్డులలో డెస్పాచ్‌లో నటనకు గాను మనోజ్ బాజ్‌పాయ్ ఉత్తమ నటుడిగా అవార్డును అందుకున్నాడు. ఇక ఎవరెవరు అవార్డులు అందుకున్నారు అనేది చూసుకుంటే..

ఓటీటీ చిత్రాలకు దక్కిన అవార్డులివే!


బెస్ట్ మూవీ: గర్ల్స్ విల్ బి గర్ల్స్
బెస్ట్ డైరెక్టర్ (సినిమా): ఇంతియాజ్ అలీ (అమర్ సింగ్ చంకీలా)
బెస్ట్ పాపులర్ యాక్టర్ : మనోజ్ బాజ్‌పాయ్ (డిస్పాచ్)
బెస్ట్ యాక్టర్ (క్రిటిక్స్): అనుపమ్ ఖేర్ (విజయ్69, ది సిగ్నేచర్)
బెస్ట్ పాపులర్ యాక్ట్రెస్ : కాజోల్ (దోపత్తి)
బెస్ట్ పాపులర్ యాక్ట్రెస్ (క్రిటిక్స్): పార్వతి తిరువొత్తు (మనోరథంగల్)
బెస్ట్ విలన్ : సన్నీ కౌశల్ (ఫిర్ ఆయే హసీనా దిల్‌రుబా)
బెస్ట్ కమెడియన్ : ప్రియమణి (భామాకలాపం2)
బెస్ట్ యాక్టింగ్ టాలెంట్ : అవినాష్ తివారి (ది మెహతా బాయ్స్)
బెస్ట్ యాక్టింగ్ టాలెంట్ : షాలినీ పాండే (మహరాజ్)

వెబ్‌సిరీస్‌లకు దక్కిన అవార్డులివే!

బెస్ట్ వెబ్‌సిరీస్ : పంచాయత్3
బెస్ట్ డైరెక్టర్: నిఖిల్ అడ్వాణీ (ఫ్రీడమ్ ఎట్ మిడ్ నైట్)
బెస్ట్ యాక్టర్ (క్రిటిక్స్) : జైదీప్ అహ్లావత్ (పాతాళ్‌లోక్2)
బెస్ట్ పాపులర్ యాక్టర్ : రాఘవ్ జ్యుయెల్ (గయారా గయారా)
బెస్ట్ యాక్టర్ (క్రిటిక్స్) : నిమేషా సజయన్ (పోచర్)
బెస్ట్ పాపులర్ యాక్టర్స్ : అదితి రావ్ హైదరి (హీరామండి)
బెస్ట్ సపోర్టింగ్ యాక్టర్: రాహుల్ భట్ (బ్లాక్ వారెంట్)
బెస్ట్ సపోర్టింగ్ యాక్ట్రెస్ : జ్యోతిక (డబ్బా కార్టెల్)
బెస్ట్ కమెడియన్ : నీరజ్ మాధవ్ (లవ్ అండర్ కన్స్ట్రక్షన్)
బెస్ట్ యాక్టింగ్ టాలెంట్ : అభిషేక్ కుమార్ (తలైవెట్టియన్ పాళయం)
బెస్ట్ యాక్టింగ్ టాలెంట్ : పత్రలేఖ (IC 814)

స్పెషల్ అవార్డ్స్

ఉత్తమ టాక్ షో వ్యాఖ్యాత: రానా దగ్గుబాటి (ది రానా టాక్ షో)
ఉత్తమ రియాల్టీ షో: ది ఫ్యాబులస్ లైవ్స్ వర్సెస్ బాలీవుడ్ వైవ్స్
ఉత్తమ నాన్ స్క్రిప్ట్ షో: షార్క్ ట్యాంక్
ట్రయల్ బ్లేజర్ ఆఫ్ ది ఇయర్: శ్రీమురళి (బఘీర)



## రేపటి నుంచి ఆర్‌జేసీసెట్ దరఖాస్తులు

తెలంగాణలోని 35 గురుకుల రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలల్లో ప్రవేశానికి సోమవారం నుంచి ఏప్రిల్ 23వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఈమేరకు ఆర్‌జేసీసెట్ నోటిఫికేషన్ జారీ చేసింది. గురుకులాల్లో MPC, BiPC, MEC గ్రూపులను ఇంగ్లీష్ మీడియంలో చదవాలనుకునేవారు దరఖాస్తు చేసుకోవచ్చని అధికారులు తెలిపారు. పాలిటెక్నిక్ డిప్లొమాలో నేరుగా రెండో సంవత్సరంలో ప్రవేశానికి నిర్వహించే ఎల్‌పీసెట్‌ను మే 20న నిర్వహించనున్నారు.



## బెంగళూరులో భారీ వర్షం.. చెన్నైకి విమానాల మళ్లింపు

బెంగళూరులో భారీ వర్షం కురుస్తోంది. భారీ వర్షాలకు కొన్ని రోడ్లు జలమయం అవ్వగా, రద్దీగా ఉండే ప్రాంతాల్లో భారీ ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడ్డాయి. దీంతో బెంగళూరు వెళ్లాల్సిన కనీసం 10 విమానాలను చెన్నైకి మళ్లించినట్లు ఎయిర్‌పోర్ట్ అధికారులు తెలిపారు. వర్షం తగ్గగానే తమ కార్యకలాపాలు తిరిగి ప్రారంభిస్తామని ఎయిర్ పోర్టు సిబ్బంది తెలిపారు.ఈ క్రమంలో ప్రయాణికులు విమానాల పరిస్థితి గురించి తనిఖీ చేసుకోవాలని ఇండిగో సూచించింది. మీ ప్రయాణం రీషెడ్యూల్ చేయాలనుకుంటే, మీరు మా వెబ్‌సైట్ ద్వారా రీబుకింగ్ లేదా వాపసు ఎంపికలను పొందవచ్చని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఇండిగో, ఎయిర్ ఇండియా ఇతర విమాన సంస్థలు తమ ప్రయాణికులకు రీషెడ్యూలింగ్, రీ బుకింగ్ లేదా టికెట్ వాపసు సేవలను అందిస్తున్నాయి. ఈ క్రమంలో ప్రయాణికులు మరింత సౌకర్యవంతంగా మీ ప్రయాణాన్ని ప్లాన్ చేసుకోవాలని సూచించింది. వాతావరణ పరిస్థితులు మెరుగుపడిన తర్వాత విమానాల కార్యకలాపాలు సజావుగా కొనసాగిస్తామని ఆయా సంస్థలు తెలిపాయి.



## బుల్లెట్లను పెనంపై వేడి చేసిన పోలీస్ అధికారి.. తప్పిన ప్రమాదం

కేరళలోని కొచ్చికి చెందిన ఓ పోలీస్ అధికారి విచిత్రంగా బుల్లెట్లను పెనంపై ఉంచి వేడి చేశారు. దీంతో అవి ఒక్కసారిగా పేలిపోయాయి. ప్రముఖుల అంత్యక్రియల కోసం సిబ్బందికి గన్ పౌడర్‌తో ఉన్న బుల్లెట్లను అందజేస్తారు. ఈ క్రమంలో ఓ ఎస్ఐ తన వద్ద బుల్లెట్లు తుప్పుబట్టడంతో వాటిని పెనంపై పెట్టి వేడి చేశారు. వాటిలో గన్‌పౌడర్ ఉండడంతో అవి ఒక్కసారిగా పేలిపోయాయి. అయితే ఎటువంటి ప్రాణనష్టం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు.

## జైల్లో మర్చంట్ నేవీ అధికారి హంతకుల వింత ప్రవర్తన..!



ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రంలోని మీరట్‌లో భార్య, ఆమె ప్రియుడి చేతిలో సౌరభ్ రాజ్‌పుత్ అనే 29 ఏళ్ల మర్చంట్ నేవీ అధికారి దారుణహత్యకు గురైన సంగతి తెలిసిందే. ఈ కేసులో అరెస్టయిన అధికారి భార్య ముస్కాన్, ఆమె ప్రియుడు సాహిల్ జైల్ల వింతగా ప్రవర్తిస్తున్నారు. ఈ విషయాన్ని పోలీసులు వెల్లడించారు. ఇద్దరూ మాదకద్రవ్యాలకు బానిసలుగా మారారని, జైలుకు వచ్చినప్పటి నుంచి అవి లేకపోవడంతో వింతగా ప్రవర్తిస్తున్నారని తెలిపారు. జైల్లో పెట్టిన ఆహారం తినడం లేదని, తమకు గంజాయి కావాలని, మత్తు ఇంజెక్షన్లు ఇవ్వాలని కోరుతున్నారని జైలు అధికారులు చెప్పారు. జైలుకు వచ్చినప్పటి నుంచి నిందితుల ఆరోగ్యం క్రమంగా క్షీణించడం మొదలుపెట్టిందని తెలిపారు. సాహిల్‌ను ఆస్పత్రికి తరలించగా అక్కడ తీవ్ర గందరగోళం సృష్టించాడని, గంజాయి ఇవ్వాలని డిమాండ్ చేశాడని చెప్పారు. మానసికస్థితి సరిగా లేకపోవడంవల్ల వారు తోటి ఖైదీలపై దాడి చేసే అవకాశం ఉండడంతో వేరేగా ఉంచినట్లు తెలిపారు. నిందితులు ఇద్దరు ప్రతిరోజు మాదకద్రవ్యాల ఇంజెక్షన్లు తీసుకుంటారని గుర్తించామని, అవి లేకపోవడంతో ఈ విధంగా ప్రవర్తిస్తున్నారని అన్నారు. హత్య సమయంలోనూ సాహిల్ డ్రగ్స్ మత్తులోనే ఉన్నట్లు వారు అనుమానిస్తున్నారు. ప్రస్తుతం వారిని జైలులోని డీ అడిక్షన్ సెంటర్‌లో ఉంచి చికిత్స అందిస్తున్నామని చెప్పారు. కాగా సౌరభ్ రాజ్‌పుత్(29), ముస్కాన్(27) 2016లో ప్రేమ వివాహం చేసుకున్నారు. అతడు మర్చంట్ నేవీలో పని చేసేవాడు. వారికి 2019లో కుమార్తె జన్మించింది. ఆ తర్వాత ముస్కాన్‌కు సాహిల్ (25) తో వివాహేతర సంబంధం ఏర్పడింది. విషయం సౌరభ్ రాజ్‌పుత్‌కు తెలియడంతో వ్యవహారం విడాకుల వరకు వెళ్లింది. కానీ కుమార్తె కోసం సౌరభ్ వెనక్కి తగ్గాడు. తర్వాత ఉద్యోగం నిమిత్తం విదేశాలకు వెళ్లిన అతడు.. గతనెల కుమార్తె పుట్టినరోజు కోసం తిరిగొచ్చాడు. తన వివాహేతర బంధానికి అడ్డు తొలగించుకోవడానికి ఇదే అదనుగా భావించిన ముస్కాన్.. ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసింది.



## ఇండోనేసియాలో ముగ్గురు భారతీయులకు మరణశిక్ష

సింగపూర్ జెండా ఉన్న ఓడలో మాదకద్రవ్యాలు తరలిస్తూ భారతీయులు రాజు ముత్తుకుమారన్, సెల్వదురై దినకరన్, గోవిందసామి విమలకంధన్‌లు ఇండోనేషియా పోలీసులకు పట్టుబడ్డారు. పక్కా సమాచారం ఆధారంగా సోదాలు నిర్వహించి 106 కేజీల మాదకద్రవ్యాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు విచారణకు నిందితులు హాజరుకాలేదు. దీంతో వారికి మరణశిక్ష పడే అవకాశముందని వార్తలు వస్తున్నాయి. ఏప్రిల్ 15న తీర్పు వెలువడనుంది.



## మొదటి భార్యతో విడాకులు.. మందుకు బానిసై దేవదాస్‌లా మారా

చాలా రోజుల తర్వాత ఆయన సితారే జమీన్ పర్ అనే చిత్రంలో నటిస్తున్నాడు. అయితే రీసెంట్‌గా తన 60వ పుట్టినరోజును జరుపుకున్న ఈ హీరో మొదటి భార్య రీనా దత్తాతో విడాకులు గురించి స్పందించాడు. రీనాను తాను ఎంతగానో ప్రేమించానని.. కానీ అనుకోకుండా మేమిద్దరం విడిపోయామని ఈ విడాకులు తనను తీవ్రంగా కుంగదీసినట్లు, దాని కారణంగా మద్యానికి బానిస అయినట్లు అమీర్ తెలిపారు. రీనాతో విడిపోయిన సమయంలో నేను చాలా బాధపడ్డాను. సుమారు మూడేళ్లపాటు ఒక్కడినే ఒంటరిగా గడిపాను. షూటింగ్‌లకు దూరంగా పనిపై దృష్టి పెట్టలేకపోయాను. స్క్రిప్ట్‌లు కూడా వినలేదు. ఇంట్లో ఒంటరిగా కూర్చొని బాధపడుతూ ఉండేవాడిని. నిద్ర కూడా పట్టేది కాదు. ఏం చేయాలో అర్థం కాక, ప్రశాంతంగా నిద్రపోవడం కోసం మద్యం తాగడం మొదలుపెట్టాను. ఆల్కహాల్ గురించి ఏమీ తెలియని నేను ఒక్కసారిగా రోజుకో బాటిల్ తాగే స్థాయికి చేరాను. ఏడాదిన్నర పాటు మద్యానికి బానిస అయ్యాను. ఒక విధంగా చెప్పాలంటే దేవదాస్‌లా మారిపోయాను. తీవ్రమైన మానసిక కుంగుబాటులోకి వెళ్లాను. ఆ పరిస్థితి నుంచి బయటపడటానికి సినిమాను ఎక్కువగా ప్రేమించడం మొదలుపెట్టాను. అదే నా జీవితాన్ని మార్చింది. సినిమా పట్ల నాకున్న ప్రేమ నా వ్యసనాలకు చెక్ పెట్టేలా చేసింది.

నేటి దినపత్రిక సూర్య www.suryaa.com EVENING EDITION 4PM

# హత్యకు గురైన మహిళ 18 నెలలకు తిరిగొచ్చింది

18 నెలల క్రితం హత్యకు గురైన ఓ మహిళ.. ఉన్నట్టుండి హఠాత్తుగా ఇంటికి వచ్చింది. తామే దగ్గరుండి అంత్యక్రియలు చేసిన కుటుంబ సభ్యులు ఆమె తిరిగి రావడం చూసి షాక్ అయ్యారు. అసలు ఆమె నిజంగానే మనిషా లేక దెయ్యమా అని పదే పదే ఆమెను తాకి చూశారు. నిజంగా మనిషనే తెలుసుకుని వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎందుకంటే ఆమెను చంపేశారనే ఆరోపణలతో నలుగురు వ్యక్తులు జైల్లో శిక్షను అనుభవిస్తున్నారు. మరి ఆపై ఏం జరిగిందో తెలియాలంటే మీరీ స్టోరీ చదివేయాల్సిందే.మధ్య ప్రదేశ్‌లోని మందసార్ జిల్లా గాంధీ సాగర్‌కు చెందిన 35 ఏళ్ల లలితా బాయి 2023 సెప్టెంబర్ నెలలో కనిపించకుండా పోయింది. దీంతో ఆమె కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆపై చాలా చోట్ల కూడా వెతికారు. కానీ ఎలాంటి ఉపయోగమూ లేదు. అయితే ఓరోజు పోలీసులు.. ముఖం ఛిద్రమైన మహిళ మృతదేహాన్ని గుర్తించి... లలిత కుటుంబానికి పోలీసులు చూపించారు. చేతిపై పచ్చబొట్టు, కాలికి నల్లటి దారం వంటి



ఉండడంతో రమేష్ బాంచాడా చనిపోయింది తన కూతురే అని చెప్పారు. నిజంగానే చనిపోయిందని భావించి అంత్యక్రియలు కూడా నిర్వహించారు. అయితే సదరు మహిళను హత్య చేసిన కేసులో నలుగులు వ్యక్తులను అరెస్ట్ చేశారు. అయితే ఇమ్రాన్, షారుక్, సోనూ, ఎజాబ్‌ను పోలీసులు అందుపులోకి తీసుకోగా.. కోర్టులో హాజరు పరిచి జైలుకు తరలించారు. అయితే ఊహించని విధంగా రెండు రోజుల కిందట లలితా బాయి తన ఇంటికి తిరిగి వచ్చింది. అది చూసి షాక్ అయిన కుటుంబ సభ్యులు నువ్వు నిజంగానే లలితా బాయివా అని అడిగారు. పదే పదే ప్రశ్నల వర్షం కురిపించారు. అయితే ఆమెను చంపిన కేసులో నలుగురు జైల్లో ఉండగా.. వెంటనే కుటుంబ సభ్యులు పోలీసులకు ఫోన్ చేశారు. బుల్లెట్లను పెనంపై వేడి చేసిన పోలీస్ అధికారి.. తప్పిన ప్రమాదంzహుటాహుటిన రంగంలోకి దిగిన పోలీసులు ఆమె వద్దకు వచ్చి.. మీరెవరు, ఇప్పుడెక్కడి నుంచి వచ్చారంటూ అడిగారు. ఈక్రమంలోనే లలితా బాయిని పోలీసులు ప్రశ్నించగా.. తెలిసిన వ్యక్తి తనను మోసం చేసి 5 లక్షల రూపాయలు అమ్మేశాడని చెప్పింది. ఇన్ని రోజులుగా బందీగా ఉన్నానని.. అవకాశం దొరకడంతో వారి చెర నుంచి బయట పడి ఇంటికి తిరిగొచ్చనని వివరించింది. అదంతా విన్న పోలీసులు పైఅధికారులకు విషయం తెలిపారు. అసలు హత్యకు గురైన మహిళ ఎవరు, ఆమెను చంపింది తాము జైల్లో వేసిన వారేనా కాదా అని తెలుసుకునే ప్రయత్నాలు చేస్తున్నారు.



# సుశాంత్ కేసులో క్లీన్ చిట్

## రియా చక్రవర్తికి క్షమాపణలు వెల్లువ

బాలీవుడ్ నటుడు సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ సుసైడ్ కేసులో బాలీవుడ్ నటి రియా చక్రవర్తికి భారీ ఊరటా లభించింది. ఈ కేసులో రియా చక్రవర్తికి సీబీఐ క్లీన్ చీట్‌ను అందించింది. సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ ఊహించని విధంగా ముంబైలోని తన నివాసంలో ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. 14 జూన్ 2020న బాంద్రాలోని తన ఇంట్లో చనిపోయాడు. అయితే ఈ కేసును సుసైడ్ కేసుగా పోలీసులు భావించిన కూడా సుశాంత్ తల్లిదండ్రులు అది ఆత్మహత్యకాదంటూ రియా చక్రవర్తి, ఆమె ఫ్యామిలీపై.. కేసు పెట్టారు. సుశాంత్ బ్యాంకు ఖాతా నుంచి రూ. 15 కోట్లు బదిలీ చేసుకున్నారని అతడి తండ్రి కేకే సింగ్ ఆరోపించడంతో ఈ కేసులో మనీలాండరింగ్ జరిగినట్లు భావించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) రియాను ప్రశ్నించింది. ఆ తర్వాత, కేసును సీబీఐకు అప్పగిస్తూ సుప్రీంకోర్టు ఆదేశాలిచ్చింది. సుశాంత్‌కు రియా మాదకద్రవ్యాలు ఇచ్చారనేది మరో ఆరోపణ. ఇలా నటుడి మృతి కేసులో ఆరోపణలు ఎదుర్కొని రియా, ఆమె సోదరుడు షోవిక్ చక్రవర్తి జైలుకు కూడా వెళ్లారు. అయితే తాజాగా ఈ కేసుకు సంబంధించి సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ తుది తీర్పును వెలువరించింది. సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ అతనే ఆత్మహత్య చేసుకున్నాడు, ఎవరూ అతన్ని చనిపోయేలా బలవంతం చేయలేదు అని తెలిపింది. అలానే రియా చక్రవర్తి, ఆమె కుటుంబానికి క్లీన్ చిట్ ఇచ్చింది సీబీఐ. ఇందులో ఎటువంటి నేర కోణం లేదా కుట్ర గాని జరగలేదు. సోషల్ మీడియా చాట్‌లను దర్యాప్తు కోసం అమెరికాకు పంపించగా, అక్కడ కూడా ట్యాంపరింగ్‌కు సంబంధించిన ఆధారాలు ఏం లభించలేదు. అంటూ తీర్పును వెలువరించింది. అయితే తీర్పు అనంతరం రియా చక్రవర్తికి సోషల్ మీడియాలో మద్దతు లభిస్తుంది.



# శేరిలింగంపల్లిలో కాంగ్రెస్ పార్టీకి షాక్

శేరిలింగంపల్లి నియోజకవర్గంలో రాష్ట్ర అధికార కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. హైదర్ నగర్ డివిజన్‌లోని రామ్ నరేష్ నగర్ కాలనీ మాజీ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో 50 మంది నేతలు కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పి గులాబీ గూటికి చేరారు. ఆదివారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమక్షంలో 50 మంది కాంగ్రెస్ పార్టీ నేతలు బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు మాట్లాడుతూ.. గత ఎన్నికలలో మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమై_ _ _ పచ్చిఅబద్దాలతో పబ్బం గడుపుతున్నారని విమర్శించారు. అభివృద్ధి సంక్షేమ పథకాలలో పేదలకు మొండి చెయ్యి చూపారని, రాష్ట్ర బడ్జెట్‌లో సంక్షేమ పథకాలకు తగిన నిధులు కేటాయించలేదని, ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## ఘోర ప్రమాదం.. భారీ రథాలు కూలిపోయి..
# రెండు రథాలు మీద పడి ఇద్దరు భక్తులు మృతి




హుస్నూరులో ఘోర ప్రమాదం సంభవించింది. మద్దూరమ్మ రథోత్సవ వేడుకల్లో అపశృతి చోటు చేసుకుంది. ప్రమాదవశాత్తూ రెండు రథాలు మీద పడి ఇద్దరు భక్తులు మృతిచెందగా.. పలువురికి తీవ్రగాయాలు అయ్యాయి. మద్దూరమ్మ ఉత్సవాలు నిర్వహించేందుకు ఆలయ కమిటీ సభ్యులు నిర్ణయించారు. ఈ మేరకు ప్రతి ఏటా మాదిరిగానే పెద్దఎత్తున రథోత్సవం నిర్వహించేందుకు నిశ్చయించారు.ఈ మేరకు ఐదు భారీ రథాలను సిద్ధం చేశారు. ఇవాళ (ఆదివారం) ఉదయం ఉరేగింపు కార్యక్రమానికి వేల సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. అయితే బెంగళూరు జాతీయ రహదారి ఎలక్ట్రానిక్ సిటీ వద్దకు రాగానే పెద్దఎత్తున గాలి దుమారం చెలరేగింది. బలంగా గాలులు వీయడంతో రెండు రథాలు కూలిపోయాయి. ఈ ప్రమాదంలో రథాల కింద పడి ఇద్దరు భక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా.. మరికొంతమంది తీవ్రంగా గాయపడ్డారు. బాధితులను స్థానికులు హుటాహుటిన సమీప ఆస్పత్రికి తరలించారు. రథాలు కూలిపోతుండగా వందల మంది భక్తులు పరుగులు తీసి ప్రాణాలు కాపాడుకున్నారు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. వాతావరణ పరిస్థితులు అంచనా వేయకుండా పెద్దపెద్ద రథాలను ఏర్పాటు చేయడంతోనే ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. మరోవైపు ఘటనపై కర్ణాటక ప్రభుత్వం స్పందించింది. బాధితులను మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించింది.

## ఇంట్లో భారీ పేలుడు..
# నలుగురు మృతి

హర్యానాలోని బహదూర్‌గఢ్‌లో శనివారం సాయంత్రం 6:30 గంటలకు ఓ ఇంట్లో భారీ పేలుడు సంభవించింది. ఈ పేలుడు ఘటనలో నలుగురు కుటుంబ సభ్యులు మృతి చెందారు. ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. పేలుడుకు గల కారణాలు ఇంకా తెలియరాలేదు. ఈ ఘటనను పరిశీలించిన పోలీసులు.. దర్యాప్తు చేపట్టారు. ఈ పేలుడు గ్యాస్ సిలిండర్ పేలడంతో జరిగి ఉండొచ్చని స్థానికులు అనుమానిస్తున్నారు. మరోవైపు.. పోలీసులు పేలుడు బెడ్ రూమ్‌లో జరిగిందని చెబుతున్నారు. డీసీపీ మయాంక్ మిశ్రా మాట్లాడుతూ.. ''ఇది సిలిండర్ పేలుడు కాదు, పేలుడు బెడ్ రూమ్‌లో జరిగినది. దీని ప్రభావం మొత్తం ఇంటిపై పడింది. నలుగురు అక్కడికక్కడే మరణించారు, ఒకరు తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మృతులందరూ ఒకే కుటుంబానికి చెందిన వారు'' అని చెప్పారు. పేలుడుకు గల కారణాన్ని తెలుసుకోవడానికి పోలీసులు ఫోరెన్సిక్ బృందాలు, పేలుడు విశ్లేషణ నిపుణులను సంఘటనా స్థలానికి పంపించారు. డీసీపీ మిశ్రా మాట్లాడుతూ.. ''గ్యాస్ సిలిండర్ చెక్కుచెదరకుండా ఉంది, అయితే ఎయిర్ కండిషనర్ యూనిట్ బాగా దెబ్బతింది. అయితే ఏసీ వల్ల పేలుడు సంభవించిందా అనే దానిపై పరిశీలిస్తున్నాం.'' అని చెప్పారు. మరణించిన వారిలో ఇద్దరు 10 సంవత్సరాల పిల్లలు, ఒక మహిళ, ఒక పురుషుడు ఉన్నారు. పేలుడుకు గల కారణం ఎయిర్ కండిషనర్ కంప్రెసర్‌లో జరిగిందని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ పేలుడు కారణంగా ఇంట్లో మంటలు చెలరేగగా.. వెంటనే స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. వారు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు.





## ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక
# పారదర్శకంగా జరగాలి

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఐఓసీ కార్యాలయంలో హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధిపై మంత్రి పోన్నం ప్రభాకర్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిద్దిపేట, కరీంనగర్, హనుమకొండ జిల్లాల అదనపు కలెక్టర్లు, మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. వేసవి కాలం సమీపిస్తున్నందున గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక పూర్తిగా పారదర్శకంగా నిర్వహించి, పేదలకు ప్రాధాన్యత ఇవ్వాలని, వరి కోతలు కొనసాగుతున్న నేపథ్యంలో, కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా చూడాలన్నారు. రేషన్ కార్డుల పంపిణీ త్వరలో జరగనుంది. ఉగాది నుంచి నల్గొండ జిల్లాలో సన్న బియ్యం పంపిణీ ప్రారంభమవుతుందని, ప్రజలు సమస్యలు ఎదుర్కొన్నా, అధికారులు వాటిని పరిష్కరించకుండా, మంత్రివర్గ దృష్టికి తేవకుండా ఉంటే, ఆందోళనలకు కారణం అధికారులే అవుతారని మంత్రి హెచ్చరించారు.

# రాత పరీక్షతో పోస్టుల భర్తీ!

గ్రామ స్థాయిలో రెవెన్యూ వ్యవస్థను పునరుద్ధరించేందుకు తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా 1,000 సర్వేయర్లు, 10,954 గ్రామ పాలనాధికారి(GPO) పోస్టులను మంజూరు చేసింది. వీటికి పూర్వ VRA, VROల నుంచి 9,654 దరఖాస్తులు రాగా.. ఇంటర్, డిగ్రీ విద్యార్హతలు ఉన్నవారు 6వేల మంది ఉన్నారు. ఎలాంటి పరీక్ష లేకుండా తీసుకోవాలని రెవెన్యూ సంఘాలు డిమాండ్ చేస్తుండగా.. రాత పరీక్ష నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. వీళ్ల ద్వారా దాదాపు 6 వేల వరకు పోస్టులు భర్తీ అవుతాయని తెలిసింది. ఇక మిగిలిన పోస్టులను డిగ్రీ అర్హతతో డైరెక్ట్ రిక్రూట్ మెంట్‌ద్వారా తీసుకోనున్నట్టు సెక్రటేరియేట్‌వర్గాలు వెల్లడించాయి.

నిరుద్యోగులకు శుభవార్త

తెలంగాణలో నిరుద్యోగులకు రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకునేందుకు చర్యలు వేగవంతం చేసింది. ఉగాది నుంచి అన్ని శాఖల్లో ఖాళీల భర్తీకి కార్యాచరణ రూపొందించారు. మొత్తం 61,579 పోస్టుల జాబితాను సిద్ధం చేసిన ప్రభుత్వం, ఉగాది తర్వాత వారం లేదా పది రోజుల్లో 55,418 ఉద్యోగాలకు నోటిఫికేషన్లు విడుదల చేయనుంది. 2023 డిసెంబర్‌లో అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు 58,868 పోస్టులను భర్తీ చేసిన ఈ ప్రభుత్వం, తాజాగా పంచాయతీరాజ్ శాఖలో కారుణ్య నియామకాలతో కలిపి 57,924 పోస్టులను పూర్తి చేసింది. రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ శాఖకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. రెవెన్యూ శాఖలో కొత్తగా 10,954 గ్రామ పాలనా అధికారుల పోస్టులు మంజూరు చేసింది. మాజీ వీఆర్వోలు, మాజీ వీఆర్ఏల నుంచి ఆప్షన్లు తీసుకుని వీటి నియామకాలు చేపట్టనున్నారు. ఈమేరకు ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. . గతంలో వీఆర్వోలు, వీఆర్ఏలుగా పనిచేసిన వారి నుంచి ఆప్షన్ తీసుకొని వారిని "గ్రామ పాలన అధికారి"గా నియమించనున్నారు. ఇందుకు సంబంధించిన తదుపరి చర్యలు తీసుకోవాలని రెవెన్యూ శాఖను ఆర్థిక శాఖ కోరింది. ఇప్పటికే ఇతర శాఖల్లో వీలినమైన వీఆర్వోలు, వీఆర్ఏల నుంచి రెవెన్యూ శాఖ ఆప్షన్స్ తీసుకున్నది. ఇందులో 7 వేల లోపే జీపీవోలుగా చేసేందుకు ముందుకు వచ్చారు.

# ఒక్క మందు.. ఊబకాయం, షుగర్ ఔట్!




ఎన్ని ఔషధాలు వాడినా జీవనశైలి మార్పులతో మంచి ఫలితం ఉంటుందని స్పష్టీకరణ భారత్‌లో ఏటేటా ఊబకాయుల శాతం పెరిగిపోతోంది. తద్వారా మధుమేహం బారినపడుతున్నవారూ ఎక్కువగానే ఉంటున్నారు. దేశంలో సుమారు 10 కోట్ల మంది వరకు మధుమేహ బాధితులు ఉన్నట్టు అంచనా. అదే సమయంలో జనాభాలో 6.5 శాతం మంది ఊబకాయంతో బాధపడుతున్నారు. వీరిలో సగం మందికిపైగా ఎలాంటి చికిత్స తీసుకోవడం లేదని పలు అధ్యయనాలు తేల్చాయి కూడా. సరైన ఔషధాలు అందుబాటులో లేకపోవడం, అవగాహన లేమి వంటివి కారణమవుతున్నాయి. ఇలాంటి నేపథ్యంలో మన దేశంలోకి 'మవుంజారో (టిర్జెపటైడ్)' పేరిట స్థూలకాయాన్ని, మధుమేహాన్ని నియంత్రించే ఔషధం అందుబాటులోకి వచ్చింది. అమెరికాకు చెందిన ప్రముఖ ఔషధ తయారీ సంస్థ ఎలీ లిల్లీ ఈ ఔషధాన్ని అభివృద్ధి చేసింది. ఇప్పటికే అమెరికా, యూరప్ దేశాల్లో గుర్తింపు పొందిన ఈ ఔషధాన్ని తాజాగా భారత మార్కెట్లోకి ప్రవేశపెట్టింది. ఊబకాయంతోపాటు మధుమేహాన్నీ ఏకకాలంలో నియంత్రించగల ఈ ఔషధం అనేక మంది బాధితులకు ఆశారేఖ కాగలదని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. వారానికి ఒక ఇంజెక్షన్ రూపంలో తీసుకుంటే.. అటు బరువు తగ్గడంతోపాటు ఇటు మధుమేహాన్ని అదుపులో ఉంచే ఔషధాల్లో మొట్టమొదటిది 'మవుంజారో'. ఇది 'గ్లూకోజ్ డిపెండెంట్ ఇన్సులినోట్రాపిక్ పాలీపెప్టైడ్ (జీఐపీ)', 'గ్లూకగాన్ లైక్ పెప్టైడ్-1 (జీఎల్‌పీ-1)' హార్మోన్ రెసెప్టార్‌లను ప్రేరేపించడం ద్వారా బరువునూ, చక్కెర మోతాదులను నియంత్రిస్తుంది'' అని ఎలీ లిల్లీ కంపెనీ చెబుతోంది.